నేటి దినపత్రిక
# సూర్య
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
www.suryaa.com
17వ వసంతంలోకి
శుక్రవారం 19 జూలై 2024 పేజీలు 8

## జూరాలకు పెరగనున్న వరద ఉధృతి

### - నారాయపూర్ నుండి 68వేల క్యూసెక్కులు



గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగనుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులైన ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి సార్థ్యానికి చేరుకోవడంతో జూరాలకు నీటి విడుదలను క్రమంగా పెంచుతున్నారు. గురువారం జూరాల జలాశయానికి ఎగువ నుంచి 2,500 క్యూసెక్కుల వచ్చి చేరుతుంది. నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750, భీమా లిఫ్ట్-1కు 1300, ఎడమ కాల్వకు 870, కుడి కాల్వకు 464, భీమా లిఫ్ట్-2కు 750, క్యూసెక్కులను వదులుతున్నారు. ప్రాజెక్టు నుండి మొత్తం 29,628 క్యూసెక్కుల వరద నీరు ఔట్ ఫ్లో గా నమోదైంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 4.014 టీఎంసీలు ఉన్నది. అలాగే నారాయణపూర్ డ్యాంకు 65 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 22 గేట్లను తెరిచి 68,920 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు.

## బ్యాంకులు ఋణ మాఫీ డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** రైతు రుణమాఫీ డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని జిల్లా కలెక్టర్ విజయేందర బోయి బ్యాంక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రోజు రైతు రుణ మాఫీ తొలి విడత లో బాగంగా జిల్లా వ్యాప్తంగా 39, 380 రైతుల ఖాతాల్లో రూ 211 కోట్లు జమ అవుతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా 37,372 కుటుంబాలు ఋణ విముక్తులు అవుతారని ఆమె చెప్పారు. ఇట్టి రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇచ్చి వారి పెట్టుబడి కి సహాయం చేయాలని వారు బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ఇట్టి రుణ మాఫీ డబ్బులు ఇతరుల ఖాతాలో జమ చేయ రాధని , రైతుల ఇతర ఖాతాలో జమ చేయరాదని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ మహిళా శక్తి కి చెందిన అన్ని పథకాలకు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మహబూబ్ నగర్ ,నారాయణ పేట జిల్లాల అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మయాంక్ మిట్టల్, ఎల్ డి మ్ లు కల్వ భాస్కర్, విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి వెంకటేష్,డి.అర్.డి. ఓ ఏ పి డి జోజప్ప, బ్యాంక్ అధికారులు నర్మద, రవి కిషోర్ రెడ్డి, మురళి కృష్ణ, ప్రసాద్ పాత్రో, అన్ని బ్యాంకుల కంట్రోలర్ లు, బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### - తెలంగాణ రైతుల జీవితాల్లో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు
### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ: మేజర్ న్యూస్ :** రైతులకు రెండు లక్షల నమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మన నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మర్రిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవణ నిర్మాణాలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు నిర్వహించిన రైతు విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని అంబేద్కర్ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ రైతు సంఘర్షణ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటా ప్రకారం నేరుగా రూ.2 లక్షల రుణమాఫీని రైతుల బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రూ. 2 లక్షలు రుణమాపీ చేయడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఏకారణాల వల్ల ఎవరికైన రుణమాఫీ కాకాపోతే తమ దృష్టికి తీస కరావాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ రైతులకు సూచించారు. పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు కేసీఆర్ ది చేతకాని ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోయారని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్చర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, డీసీసీ ఉపాధ్యకుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్. పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, మాజీ సర్పంచ్ ఆంగోతు నరేష్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, తహసీల్దార్ కేసి ప్రమీల. పంచాయతీ కార్యదర్శి గణేష్, పీఏసీఎస్ డైరక్టర్ జగన్మోహన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పానుగంటి అంజయ్య ,అనిశెట్టి నాగేంద్ర ,మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు లక్ష్మయ్యగౌడ్, గుండె శివగౌడ్, సందీప్ రెడ్డి, జైపాల్, శ్రీపతిరావు, కేశ మౌని శంకర్ గౌడ్, గజ్జె కొండల్ గౌడ్, సర్సింహరెడ్డి, ప్రశాంత్నాయక్. వ హేష్ సత్తార్, జర్పుటి కొండల్, విష్ణు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఇకనైనా మారండి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ నాయకులు ఇకనైనా మారండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ప్రసారమైన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని హన్వాడ మండల కేంద్రంలోని టంకర రైతు వేదిక దగ్గర రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీవిలో వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 5 గ్యారెంటీ లతో పాటు అతి కష్టమైన అతి ముఖ్యమైన రైతు రుణమాఫీ గ్యారంటీ ని కూడా అమలు చేయడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ముఖ్యంగా కేటిఆర్, హరీష్ రావు కు మెదడు మోకాళ్ళ లోకి పోయిందని అందిరికీ తెలుసు అని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే హామీలు అమలు ఎక్కడ ఎక్కడ అంటూ సన్నాయి రాగాలు తీసింద్ర అని, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఒక్కోక్క హామీని అమలు చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. పది సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి, ఏడువేల కోట్ల రూపాయల వడ్డీ కట్టేటట్టు చేసింది సరి పోదనట్లు, గ్యారెంటీ లను ఎప్పుడు అమలు చేస్తారని ట్విట్టర్ టిల్లు, హరీష్ రావు ఒకవైపు మీడియా మాధ్యమాలలో వారు చేసిన వీరంగం అంతా ఇంతా కాదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొండి అని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి, మొదటి విడత ను అమలు చేసిందని, అలాగే ఆడపిల్లలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్లు విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నామని, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ ని అమలు చేస్తూ పేద ప్రజల కు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇంకా బిఆర్ఎస్ నాయకులు సొల్లు కబుర్లు చెప్పుకుంటూ పోతే ప్రజలే తరిమి వేసే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. బుద్ధి మార్చుకుని నిర్ణయాత్మకమైన ప్రతిపక్షంగా సలహాలు ఇవ్వండి అంతేగాని , ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేయకండి అంటూ హితబోధ చేశారు. హరీష్ రావ్ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, రాజకీయ సన్యాసం తీసుకుంటే సరిపోతుంది అని ఆయన సూచించారు. మీ లాంటి దౌర్భాగ్యులు తెలంగాణ రాష్ట్రానికి అక్కర్లేదు అని, మీ శకం ముగిసిపోయింది అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, వెకిలి చేష్టలు చేయడం ఇవన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు కచ్చితంగా మీకు ఈ రోజు గుణపాఠం కావాలి అని ముఖ్యమంత్రి సెలవిచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు , టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, నవనీత నర్సింహులు, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వేముల కృష్ణయ్య, యాదిరెడ్డి ,రఘుపతి రెడ్డి, మరియు అధికారులు, రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్‌లో

### - కలెక్టర్, ఎమ్మెల్యే






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఎల్ డి ఎం అయ్యపు రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చిత్ర పటానికి శాసన సభ్యులు పాలాభిషేకం చేశారు. పండగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### - సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పిఏ రామకృష్ణకు, యు పి హెచ్ సి జడ్చర్ల మెడికల్ ఆఫీసర్ కు గురువారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తల వేతనాల పెంచాలని గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆందోళనలు చేపట్టినప్పుడు వారికి కాంగ్రెస్ నాయకులు మద్దతుగా నిలిచారని, ప్రధానంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆశాల సమ్మె శిబిరానికి హాజరై మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఆశాల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టి కచ్చితంగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసినట్లుగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటినా కూడా ఆశాల వర్కర్ల మీద ఆరోగ్యశాఖ మంత్రి గానీ డిహెచ్ఓ గాని స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆశల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకులు సరోజ, నజీమా, షబానా, సుగుణ ,జయలక్ష్మి ,శారద ,మంజుల, విజయ, భాగ్యలక్ష్మి, బిల్కిస్ ఫాతిమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఎం .ఎల్ .ఏ .వినతి.



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నియోజకవర్గం లోని ముదిరాజ్ ల సమస్యలపై గురువారం స్దానిక ఎం.ఎల్ ఏ కు క్యాంపు కార్యాల యంలో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ముదిరాజులు ఇచ్చిన వినతి పత్రంలోని ప్రధాన సమస్య అయిన బీసీ డి గ్రూప్ నుండి ఏ గ్రూపు గ్రూపు మార్పు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయమైన డిమాండ్ పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముదిరాజు సంఘానికి సంబంధించిన నాయకులు ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీ అయిన గ్రూపు మార్పు సమస్యను పరిష్కరించాలని అందుకు సహకరించాలని వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలి

### వాడవాడలా అమ్మ మాట అంగన్ వాడి బాట

### ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి



**లింగాల, మేజర్ న్యూస్:** అంగన్ వాడీ కేంద్రాలలో అమలు చేస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగ పరుచుకుంటూ మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి కోరారు. గురువారం మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా వాడవాడలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 20 న పిల్లలకు సాముహిక అక్షరాభ్యాసంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వివరాలను సేకరిస్తూ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ శివప్రసాద్, అంగన్వాడీ టీచర్ బాలీశ్వరమ్మ, ఆశా కార్యకర్త ప్రభావవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సిమెంటు అందజేత - ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి గురువారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సమకూర్చిన 50 బస్తాల సిమెంటును తన అనుచరులు, ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్మొద్దిన్, దేవయ్య, వెంకటయ్య, శేఖర్, మాణిక్య రావు, చెన్న గౌడ్, కృష్ణయ్య, శివ ప్రసాద్, గణేష్, లింగోజీ, నగేష్, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

## పంట రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోకే విడుదల చేయాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

- ప్రతి మండలంలో ప్రత్యేక పరిష్కార విభాగాలు

- రుణమాఫీ డబ్బులు దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు

-100% రుణమాఫీ అమలు చేసే అధికారులకు ప్రత్యేక సన్మానం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి, పంటరుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించి రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతుల పంట రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి రైతు అకౌంట్లో నేరుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ డబ్బులు జమ చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-12-2023 తేదీ నాటికి 2 లక్షల రూపాయల బకాయి ఉన్న పంట రుణాలకు ఆగస్టు 15లోగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 46, 780 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ డబ్బులను నేరుగా లబ్ధిదారుడైన అకౌంట్ లోకి డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నేటి సాయంత్రం వరకు లక్ష రూపాయల వరకు ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. రుణమాఫీ డబ్బులు రైతుల అవసరాలకు వినియోగించుకునేలా బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. ఎవరైనా రైతులకు రుణమాఫీ డబ్బులు విడుదల కాకుంటే ఆ సమస్యలను రైతులు తెలుసుకునేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాలలో ప్రత్యేక రుణమాఫీ ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకులకు వచ్చే రైతులను బ్యాంకర్లు విసుక్కోకుండా వారి సమస్యను సావధానంగా విని బ్యాంకుల్లో సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని లేదా మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడాలని స్నేహపూర్వకంగా రైతులకు తెలియపరచాలని కలెక్టర్ సూచించారు. సహకార, బ్యాంకింగ్ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేసి 100% రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ మండలాల పరిధిలోని కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని, రుణమాఫీ అందని రైతులు ఫిర్యాదు కేంద్రాలకు వస్తే వాటి గల కారణాలను తెలియపరచి వారి సమస్యలను 30 రోజుల్లో పరిష్కరించి వారికి రుణమాఫీ అందేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల వ్యవసాయ శాఖ అధికారులపైనే ఉందని తెలిపారు. రుణమాఫీ డబ్బులు దుర్వినియోగ చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. రుణమాఫీ 100% పూర్తిచేసే మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను గుర్తించి వారికి ప్రత్యేక సన్మానంతో పాటు అందుకు వారి కార్యాలయాలకు కావలసిన అవసరమైన సామాగ్రి, పరికరాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటి వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి అవుతుందని, అప్పటివరకు రైతుల నుండి వచ్చే ఫిర్యాదుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు వెళ్లి వారి సమస్యలను మంచి వాతావరణంలో పరిష్కరించుకున్నామని రైతులు చెప్పే సమాచారాన్ని సేకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్ డు వేతనం18 వేల రూపాయలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఆశ వర్కర్లకు ఫిక్సుడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటి యు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయ ప్రతినిధి పరశు రాములు కు సమర్పించారు. ఈ సందర్భంగా పొదిల రామయ్య మాట్లాడుతూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18వేల రూపాయలు, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పింది. ఆశా వర్కర్ల సమస్యలు ఇబ్బందులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ శాఖ కమిషనర్ గారు కరోనా రిస్క్ అలవెన్స్, పి ఆర్ సి, ఏరియర్స్, 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులకోసం 50 వేల రూపాయలు ఇస్తామని హామీలు ఇవ్వడం జరిగింది, కాబట్టి అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జయమ్మ వరలక్ష్మి మాణిక్యమ్మ లక్ష్మి జయశ్రీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ అంగన్వాడీ పాఠశాలలు ముద్దు

### - అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** స్థానిక మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడిలు గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నీ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,సిడిపిఓ మరియు మండల సూపర్వైజర్ ల ఆదేశాల మేరకు, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కూడా అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్స్ అందరం నిర్వహించామని. అలాగే మూడు సంవత్సరాల వయసు గల చిన్న పిల్లల్ని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని వాళ్లు పురావీధుల్లో ర్యాలీ తిరుగుతూ పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు గల చిన్నపిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలో వేయడం వల్ల, వాళ్లు ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వం పేద మధ్య తరగతి పిల్లల కోసం వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ అంగన్వాడి పాఠశాలలను ఏర్పాటు చేసిందని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా నాణ్యమైన భోజన వసతి తో పాటు, పాలు, గుడ్లు ఇతర పిల్లలు తినే ఆహార పదార్థాలు ప్రభుత్వం అందిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలో వెయ్యడం వల్ల అధిక ఫీజులు కట్టవలసిన పరిస్థితి తల్లిదండ్రులకు ఉందని, అలా కాకుండా ప్రభుత్వ అంగన్వాడీ పాఠశాలలో పిల్లలను చదివించాలని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీలు , వివిధ గ్రామాల అంగన్వాడిలు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాద ఫలితమే రైతు రుణమాఫీ - రైతు బాంధవుడు రేవంత్

- జులై 18 చరిత్రలో మిగిలిపోతుంది. - రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రైతుల రుణమాఫీ నిధుల విడుదల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రజల ఆశీర్వాద ఫలితమే నేడు విజయవంతంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ కార్యక్రమం అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని పాలెం రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే ఆరు నెలలు గడవకముందే ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు అప్పుల నుండి విముక్తి కలిగించామని అన్నారు రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మిద్దె రాములు అమృత రెడ్డి వెంకటస్వామి దేవరకొండ రామచందర్ రామకృష్ణ గంగనమని తిరుపతి నాగేష్ బంగారయ్య పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు
## ఖానాపూర్ ఊర చెరువుకు పూజలు చేసిన గ్రామస్తులు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** తొలి ఏకాదశిని పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో పంటలతో జీవించాలని కోరుతూ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని ఊర చెరువుకు గ్రామస్తులు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు చెరువు తూము వద్ద ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు అనంతరం భజనలు కీర్తనలతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులకు తీర్థ ప్రసాదాలు వరద పాయసాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కావలి వెంకటయ్య మిద్దె యాదయ్య సింహారెడ్డి హనుమంత్ రెడ్డి కొండల్ రెడ్డి నటల బాలస్వామి వరదాచారి రవి నారాయణ జయ రాములు కోటయ్య ఆంజనేయులు గౌండ్ల సుధాకర్ ఎడ్ల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ మొదటి సెంటర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి బడిలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, భోజనంతో పాటు పూర్వ విద్యను సులభంగా నేర్చుకునే విధంగా నేర్పిస్తారన్నారు, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ప్రభుత్వ పాఠశాలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో పూర్వప్రాణాళిక ద్వారా పిల్లలకు శారీరక, మానసిక వికాసానికి దోహదపడే విధంగా సులభంగా విద్యను నేర్పించబడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, అరుణ, ఆయమ్మ, మయూరి, నజీమునిస, చిన్నారుల తల్లులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## ఎంఎల్సీ నవీన్ రెడ్డికి కొల్లూరు బీఆరెస్ నాయకుల సన్మానం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్ కుమార్ రెడ్డి కొల్లూరు గ్రామానికి మొదటి సారి విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ యస్ యువ నాయకులు కాకర్లపాటి సాయి కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా పాల్గొని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్,నాయకులు రఘు గౌడ్, సేవ్య నాయక్, లింబ్య నాయక్, నాగ అంజయ్య,రత్న బాబు,సక్కు నాయక్,మాధవ్, నరేష్,మన్సూర్,ప్రవీణ్ కుమార్,వినయ్,అబ్బాస్,చందు తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కలు, కోతుల బెడద అరికట్టాలని కమిషనర్ కు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలో వీధి కుక్కలు, కోతుల బెడద అరికట్టాలని కోరుతూ గురువారం స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్ కుమార్ కు వినతిపత్రం అందజేసారు. అద్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ వీధి కుక్కలతో విధుల్లో చిన్నపిల్లలు ఆడుకోలేకపోతున్నారని, బైక్ లపై వెళ్లే ప్రయాణికులకు కూడా వీధి కుక్కలు వెంబడిస్తున్నాయని పేర్కొన్నారు, రాత్రి వేళల్లో వీధుల్లో నడవాలంటే వీధి కుక్కలు భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు, వీధి కుక్కల కాటుకు బలైన వారు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు, అదేవిధంగా కోతుల బెడద కూడా రోజురోజుకూ తీవ్ర సమస్యగా మారిందని, ఇంట్లోకి చొరబడి ఇంట్లో సామాన్లు, తినుబండారాలు పాడు చేస్తున్నాయన్నారు, వెంటనే వీటి బెడద అరికట్టాలని కమిషనర్ను కోరారు, బృందం సభ్యులు రాజు,లక్ష్మీనారాయణ ,గౌతమ్ తదితరులు ఉన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి....



కల్వకుర్తి మేజర్ న్యూస్ : ఈ నెల 19 నుంచి 28 వరకు వెల్దండ ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాలుకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాలకి ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు, కంటి లోపం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి-డా :రాజ్ కుమార్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద డిగ్రీ , పీజీ కాలేజీ లో డిగ్రీ మొదటి సంవత్సరం ఇనాగరేషన్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ హాజరయ్యారు. డా: రాజ్ కుమార్ మాట్లాడుతూ, మంచి లక్ష్యాలను నిర్ణయించుకోవాలని, లక్ష్యసాధన కొరకు పాటుపడాలని సూచించారు. ప్రతి విద్యార్థికి కమ్యూనికేషన్స్ స్కిల్స్ అనేటివి చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని వాటిని పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు. డిగ్రీ కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో పోటీ పరీక్షల ద్వారా తమ సత్తా నిరూపించుకోవాలని అటు ప్రైవేట్ కళాశాలలో , ప్రైవేట్ కంపెనీలో , సాఫ్ట్వేర్ కంపెనీ ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలో కూడా మంచి జీతభత్యాలు ఇస్తున్నారని తెలిపారు. డిగ్రీ తో పాటు కొన్ని డిప్లమా కోర్సులను కూడా చేసిన యెడల ప్రయోజనం ఉంటుందని తెలిపారు. కాలేజీ డైరెక్టర్ డా: ఇబ్రహీం ఖలీల్ మాట్లాడుతూ, కాలేజీ లో సీనియర్ మోస్ట్ లెక్చరర్స్ ని ఉంచి, మంచి లాబ్స్ ను ఏర్పాటు చేసి, విద్యార్థులలో అన్ని రకాలుగా విద్యా వ్యవస్థను మెరుగు పరుచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె కుమారస్వామి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరీ , అకాడమిక్ డీన్. డా : హీరోజి రావ్ బొంస్లే అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు రాజ్ కుమార్ ఘనంగా సన్మానించారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వాలి
### - యూనియన్ గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి నియోజకవర్గంలోని యూనియన్ నాయకులు యూనియన్ గౌర అధ్యక్షులు జి వెంకట్రాం రెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ తీవ్ర పని భారంతో సతమతమవుతున్నార ని కనీస వేతనం నోచుకోవడం లేదని పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ ఎలాంటి హక్కులు లేకుండా ఎట్టికి గురవుతున్న ఆశాల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని వెంకట్రాంరెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి మాట్లాడుతూ... ఆశ వర్కర్ల సమస్యలు న్యాయమైనవి ముఖ్యమంత్రితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా నాయకులు గౌరమ్మ మక్తల్ మండల్ నాయకులు గోవిందమ్మ, నర్వ మండల నాయకులు అంజమ్మ, మగనూరు మండల నాయకులు శాంతమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా నాయకులు శివరాములు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్ కార్డు విడుదల చేయాలన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు15 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోల హామీలుతో పాటు ఫిబ్రవరి 9 ఆరోగ్య శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పెరిగే ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఉండాలని, మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు, గతంలో మాదిరిగా ప్రతి నెల రెండవ తారీకు లోపల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఇవ్వాలని పారితోషికం లేని పనులను ఆశలతో చేయించరాదని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రాఫిక సుల్తానా, సిఐటియు జిల్లా నాయకులు జే, పెంటయ్య యాదవ్, ఆశ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకురాలు యాదమ్మ, కవితా, సుజాత, నిర్మల, మంగమ్మ ,అనిత, చంద్రకళ, బాలమని తదితరులు ఉన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి....
## పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ సూపరింటెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్లు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని, ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకునేటప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. అనంతరం పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ గత ప్రభుత్వము స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ సకాలంలో ఇవ్వలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు అర్జున్, నితిన్, మల్లేష్, అనిల్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కావడంతో రైతుల్లో ఆనందోత్సవాలు రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** కేంద్రంలో నిర్వహించిన రైతు రుణమాఫీ పై సంబరాలు కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని ఆదేశించడంతో ఈరోజు రైతులు ఆనందంతో రైతు రుణమాఫీపై సంబరాలు చేసుకోవడం జరిగింది డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అమ్రాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలవేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి రైతు సంబరాల కార్యక్రమం లో బాణాసంచాతోపాటు స్వీట్లు పంచుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రుణమాఫీ మొత్తం రూ30 కోట్లు, కట్ ఆఫ్ తేదీ : 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2 లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఇంటికి గడపగడపకు చేరవేయండిఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతు కుటుంబాలన్నీ రుణ విముక్తి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు రుణమాఫీ చేస్తాం అని చెప్పి అందరినీ మోసం చేశారు,రుణమాఫీ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైంది, అంటున్న రైతన్నలు.గత ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో తెలంగాణలోని దేవుళ్ళ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసి తీరుతున్నాడు.

## పశు వైద్యశాలలో మందుల కరువు...!
## అధికారులు స్పందించి మందులను అందుబాటులో ఉంచాలి
## రైతు చింతకుంట గోపాల్ నాయక్ డిమాండ్...




**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువులకు ఏదైనా రోగం వ్యాప్తి చెందితే చికిత్స చేసేందుకు మందులు లేవని చెబుతున్నారని చింతకుంట తండా గోపాల్ నాయక్ పేర్కొంటున్నారు. గురువారం తన మేకలను వైద్య చికిత్స కోసం తీసుకెళ్లిన లాభం లేకుండా పోయిందని వాపోయారు. అలాగే పశువైద్యశాలలో వైద్యులు కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదని? ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశువులకు మందులను అందుబాటులో ఉంచాలని, టీకాలను కూడా అందుబాటులో ఉంచాలని, స్థానిక రైతులకు న్యాయం చేసే విధంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరిచేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చిన్నారుల సమగ్ర అభివృద్ధికే అంగన్ వాడి కేంద్రాలు
## - సిడిపిఓ మెహరున్నిసా బేగం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని ఐసిడిఎస్ జడ్చర్ల సిడిపిఓ మెహరున్నిసా బేగం అన్నారు. జడ్చర్ల ప్రాజెక్టు కావేరమ్మపేట సెక్టార్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో 'అమ్మ మాట.. అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ లో చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశంలో సిడిపిఓ మెహరున్నిసా బేగం, సూపర్ వైజర్ సుగుణ మాట్లాడుతూ రెండున్నర ఏళ్ళు నిండిన చిన్నారులందరిని అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని తెలిపారు. శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తామన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ, అంగన్వాడి టీచర్లు అంజనమ్మ, అంజలి, విజయకుమారి , యాదమ్మ, సరోజ పాల్గొన్నారు.

## రుణమాఫీపై హర్షం
## - నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకంపై జడ్చర్లలో హర్షం వ్యక్తం అయింది. రైతులకు 2లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.11 లక్షల 50 వేల రైతు కుటుంబాలకు ఒక లక్ష వరకు రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు స్థానిక అంబేద్కర్ కూడలిలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. మిఠాయిలు తినిపించుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మినహాజోద్దీన్, గంట వంశీధర్, రవిశంకర్, కాత్రపల్లి లక్ష్మయ్య, టీవీ గౌడ్, ఖాజా, భాస్కర్ రెడ్డి, తుంగ రఘు, వస్పుల ప్రవీణ్, ఖాజా అలీముద్దీన్, ప్రీతం, కాశీ విశ్వనాథ్, సీనియర్ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## రైతును రుణ విముక్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు
## లింగాలలో రైతు రుణమాఫీ సంబరాలు



లింగాల, మేజర్ న్యూస్: ప్రతి రైతును రుణ విముక్తి చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం లింగాల ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు రైతులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాలను పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ,మండల వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ రెడ్డి,కొత్తకుంటపల్లి మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్, కాత్రవత్ రాజు, తరుణ్, రాజేష్ ,హరితేజ గౌడ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యం లో విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన సదస్సు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లోని వాహనాలను తనిఖీలు చేసిన.. ఏంటీఓ ఆర్ఎస్ఐ



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలోని దామరగిద్ద, మద్దూర్, కోస్గి పోలీస్ స్టేషన్లోని పోలీసు వాహనాలను ఏంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ గురువారం ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏంటీఓ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఉండే పోలీసు వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు ఆయిల్ సర్వీసింగ్ చెపియాలని, అవసరమైన మరమ్మతులు చేయించుకోవాలని వాహనాల పరంగా ఏమైనా రిపేరు ఉంటే వెంటనే జిల్లా హెడ్ కోటర్స్ పంపించాలని వాహన డ్రైవర్లకు సూచించారు. ప్రతిరోజు వాహనాలను శుభ్రపరుస్తూ ఉండాలని, పోలీసు వాహనాలను అత్యవసర సమయంలో పోలీసు అధికారులకు అందుబాటులో ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. వాహనాలను మెయింటెనెన్స్ సరిగ్గా లేని ఎడల సంబంధిత వాహన డ్రైవర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాల మెకానిజం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ పిసి లు నరసింహ, నరేష్, వాహనాల డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగం లో మున్సిపాలిటీ బోర్లు..





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని నారాయణ పేట మున్సిపాలిటీ బోర్లు నిరుపయోగం గా ఉన్నాయి. సమయానికి మిషన్ భగీరథ త్రాగు నీరు రావడం వల్ల నారాయణపేట మున్సిపాలిటీ అధీనంలో ఉన్న దాదాపు 55 బోర్లు ఉండగా 90 శాతం బోర్లు ప్రజలు వాడకం తగ్గిపోయింది. ఇది ఇలాగే కొనసాగితే బోర్లు తుప్పు పట్టి బోరు సిస్టమ్ స్టాటర్, వైర్లు, పైపులు, మోటార్ లు పూర్తిగా పనికిరాకుండా పోయాయి ప్రభుత్వం ఆదాయకి నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు నిరుపయోగం లో ఉన్న బోర్లను గుర్తించి వాటిని బోరు మోటార్లు అధికారులు తీసుకొని వెళ్లి జాగ్రత భద్ర పరిచి ప్రజలకు అవసరం ఉన్న ప్రదేశాల్లో వాడుకుంటే బాగుంటుంది అని పట్టణ వాసులు అంటున్నారు. అదే విషయం పై మున్సిపల్ అధికారి ఏఈ మహిపాల్ ని వివరణ కోరగా మిషన్ భగీరథ త్రాగు నీరు రావడం వల్ల ప్రజలు బోర్లు వడక పోవడం అనేది నిజమేనని ప్రస్తుతం ఉన్న బోర్ల పదవకుండ ఉండడం కోసం కనీసం మా మున్సిపల్ సిబ్బంది తో రోజు ఒక్కసారైనా కొంత సేపు అన్ చేసి ఆఫ్ చేస్తున్నామని తెలియజేశారు. పై అధికారులతో చర్చించి మరింత జాగ్రతలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో రైతున్నల సంబరాలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాటలో మొదటి విడతగా 1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ... సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం నాడు పలాభిషేకం చేశారు అంబేద్కర్ చౌరస్తా దగ్గర రాముడు యాదవ్ అధర్యంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. రాములు తో పాటు శ్రీరంగాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి కుమ్మరి గోవిందు నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి రాములు యాదవ్ మాట్లాడుతూ రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు బి. రాములు యాదవ్ , మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సింగిల్ విండు డైరెక్టర్ శీను,శ్రీరంగాపూర్ మండల యువ నాయకుడు గంగాధర్,ఉపాధ్యక్షులు రామరాజు, జనరల్ సెక్రెటరీ కుమ్మరి తిరుపతయ్య, మాజీ వార్డ్ మెంబర్ గంగన్న, సోషల్ మీడియా సోప్పరి రమేష్ 2సెంటర్ నగరాల వెంకట్రామరెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేశపాక చెందు, బాలరాజు, గాలన్న,బి. రమేష్ మహేష్ గౌడ్, పిల్లి కళ్ళ కుర్మయ్య, వడ్డే సూరి, గణపతి, శేఖర్, రవి, ప్రవీణ్, ఇమ్రాన్, ఆనంద్ సాగర్, గుంటి నాగన్న, పండ్ల రంగన్న, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- రైతుల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.



**కోస్గి మేజర్ న్యూస్:** గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్న కిష్టప్ప, పిసిసి సభ్యులు వార్ల విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘు వర్దన్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో రైతు రుణమాఫీ ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఉన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో అన్నింటిని అమలు చేస్తూ ప్రజలకు నమ్మకాన్ని కలిగించిందని అన్నారు, మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకంలో ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ లాంటి పథకాలు అందిస్తూ సమర్థవంతమైన పాలన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి రైతు పక్షపాతిగా ఉంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ చిత్రపటానికి పాలతో అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా రైతు రుణమాఫీ కావడంతో కోస్గి, గుండు మాల్ మండలాలలోని రైతు వేదికలలో రైతులు రుణమాఫీ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కోడిగంటి హరికుమార్, బెజ్జు రాములు, నాగులపల్లి నరేందర్, భాను నాయక్,ఇద్రిస్, బాలేష్, సోమశేఖర్, టెంటు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లో పాల్గొననున్న ఎమ్మెల్యే

**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణి క రెడ్డి రానున్నట్లు తహశీల్దార్ జయారాములు ఒక ప్రకటనలో తెలిపారు మండలమొత్తం 82 మందికి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వచ్చాయాన్నారు ప్రతి గ్రామం నుండి లిస్టులో తెలిపిన లబ్దిదారులు అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు.

## అక్రమ ఇసుక డంపు సీజ్
## సూర్య కథనానికి స్పందించిన మండల తహశీల్దార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల్ గ్రామంలోని కృష్ణ నదీ నుంచి అక్రమ ఇసుక తరలించి సమీపంలో డంపు చేసి అక్కడి నుంచి సరిహద్దు కర్ణాటక కు తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటు అడిగేదేవరు – ఆపేదేవరు అను గురువారం వెలువడిన సూర్య నేటీదినపత్రిక కథనానికి మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి స్పందించి ఆ ఇసుక డంపును సీజ్ చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ నదీ సమీపంలో 22 టిప్పర్లు ప్రక్కన మరో చోటు 6 టిప్పర్ల ఇసుక డంపు మొత్తం 28 టిప్పర్లు, 420 క్యూబిక్ మీటర్ల అక్రమ ఇసుక డంపును పంచనామా అనంతరం సీజ్ చేసి భద్రత నిమిత్తం పంచాయతీ కార్యదర్శికి అప్పగించి రసీదు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సీజ్ చేసిన ఇసుకను వేలం వేసి ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మండల నది తీర పరివాహక ప్రాంతాల్లో ఎవరైనా ప్రభుత్వా నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక డంపు,రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలతో పాటు బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు అవసరాల మేరకు ఇసుకను ప్రభుత్వ అనుమతి తీసుకొని ఇసుక రవాణా చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి, ఎడి మైన్స్, రాయల్టీ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన చిన్నారెడ్డి మెఘ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి లబ్ధిదారులకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు కల్యాణ లక్ష్మి 51 చెక్కులు సీఎంఆర్ఎఫ్ 53 చెక్కలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి నాయకులు సత్య శిలారెడ్డ సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ లోకా రెడ్డి కోటీశ్వర్ రెడ్డి జైపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి గోపాల్ యాదవ్ మెడికల్ రాజు తదితరులున్నారు.

## సరిత కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**గద్వాల మేజర్ న్యూస్:** రైతుల 2 లక్షల రుణమాఫీ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి మొదటి విడతగా 1 లక్ష రూపాయల లోపు రుణమాఫీ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత కు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా వివిధ మండల గ్రామాల,పట్టణ రైతులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈదమ్మ ఆలయ కమిటీ సభ్యుల ఔదార్యం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బాదేపల్లి పాత బజార్ ఈదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఔదార్యం చాటుకున్నారు. ఆలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించే ఉడిదెల సాయిలు అనారోగ్యంతో మరణించిన సమాచారంతో మానవత్వంతో స్పందించారు. ఈదమ్మ దేవాలయానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన నేపథ్యంలో ఈదమ్మ తల్లి దేవాలయ కమిటీ తరుపున రూ. 5 వేలు మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ గౌడ్, మహేష్, శివ, కిరణ్, బాలరాజ్, అశోక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను మోడోల్ గా తీర్చి దిద్దుత

- మండలంలో ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ డిక్షనరీ
- మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఐదు న్యూస్ పేపర్లు
- మండలానికి అవసరమయ్యే విద్య వసతులు నెలకొల్పేందుకు కృషి చేస్తా
- మంత్రి జూపల్లి కృష్ణారావు





**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్టూరు గ్రామంలో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వెల్టూరు గ్రామంలో 14.75 లక్షల వ్యయంతో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను నూతనంగా తీర్చిదిద్దారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో ప్రతి మండల కేంద్రానికి ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యను అందించే ప్రయత్నాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. మండలంలో 39 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి అందులో 16 వందల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి 141 మంది ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయిస్తూ ప్రవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వం పాఠశాలలో కూడా ర్యాంకులు పొందుతున్నారని, ఇకముందు కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు అధికంగా వచ్చేలా కృషి చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యార్థులతో సంభాషించారు విద్యార్థులను మధ్యాహ్న భోజనం ఎలా ఉందని, విద్యాబోధన ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. దానికి విద్యార్థులు బదులిస్తూ మా పాఠశాలలో సరైన ఉపాధ్యాయులు అందుబాటులో లేనందువలన విద్య పూర్తికావడం లేదు కాబట్టి ఎలాగైనా పూర్తిస్థాయి ఉపాధ్యాయులను పాఠశాలకు ఇవ్వాలని విద్యార్థులు కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, వసతులు కూడా చాలా మంచిగా ఉన్నాయని అన్నారు. వెల్టూరు విద్యార్థుల భవిష్యత్తు కోసం కంప్యూటర్స్, డిక్షనరీస్ అలాగే ప్రైమరీ స్కూల్లో, హై స్కూల్ వసతులకు మరో 25 లక్షల రూపాయలు జూపల్లి కృష్ణారావు అప్పటికప్పుడు శాంక్షన్ ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను ఆర్థిక సోమత లేకున్నా ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైనటువంటి విద్య ఉంది ప్రభుత్వ పాఠశాలలను నమ్మి పంపించాలని అలా చేసేందుకు స్వయంక సంఘాలు కూడా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం వెల్టూరు గ్రామ హైస్కూల్ లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేనందున ముగ్గురు వాలంటీర్లను కొత్త కళ్యాణ్ కుమార్ తన సొంత ఖర్చులతో పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, ఎమ్మార్వో ఎండి ఇక్బాల్, డిటి శ్రీనివాస్, హై స్కూల్ జి హెచ్ ఎం గణేష్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, మందడి చిదంబర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నర్సింహా రెడ్డి, బీచుపల్లి యాదవ్, ఠాకా రెడ్డి, బిచ్చారెడ్డి, ఈదన్న యాదవ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఇందిరా, రాజు నాయుడు, వడ్డేమాన్ బిచ్చన్న, జగదీష్, గంగారి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల 2లక్ష రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. డప్పు చప్పులతో ఎడ్ల బండ్ల ర్యాలీ చేస్తూ అంబరాన్నంటిన రైతున్నల సంబరాలు, సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాటలో మొదటి విడతగా 1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ... సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి గురువారం నాడు గద్వాల పట్టణం పాతబస్టాండ్ రాజీవ్ సర్కిల్ నందు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ అధర్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య తో పాటు కౌన్సిలర్స్, గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి కీ గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున రైతాంగం తరపున వారికీ సరిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్స్,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు,ఇషాక్,కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రైతు రుణమాఫీ సంబరాలు - 1లక్ష రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో రైతులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో 2 లక్షల రుణమాఫీ ఇస్తామని హామీ ఇచ్చారు అందులో భాగంగా నేడు ఒక లక్ష లోపు రుణమాఫీ అమలులో భాగంగా హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేశారు.మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సిఎం రేవంతన్న కు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు... అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.ఆర్.శ్రీధర్,జాంపల్లి పద్మ వెంకటేశ్వర రెడ్డి,ధరూర్ కుర్వ శ్రీను,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, జంగిలప్ప,కపట్రల వెంకట్రాములు,రాజారెడ్డి, పర్చర్ల ఆంజనేయులు,తోట రాముడు,ఓబులోనిపల్లి పరుశరాముడు,సవారన్న,ధర్మారావు,నర్సిరెడ్డి, రేవులపల్లి అంజిరెడ్డి, నాగేంద్రం,ఆంజి, కర్రెప్ప,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ముదిరాజులను బిసి ఏ గ్రూపులో మార్చాలని చిన్నారెడ్డికి ఎమ్మెల్యే తాసిల్దార్ కు వినతి



గోపాలపేట మేజర్ న్యూస్ : ముదిరాజ్ మత్స్యకారులను బీసీ గ్రూపు నుండి బిసి ఏ గ్రూపుకు మార్చాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మత్స్యకారులు నిరసన వ్యక్తం చేస్తూ గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి తాసిల్దార్ తులసి కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ముదిరాజ్ మత్స్యకారులను బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపుకు మార్చాలని కోరారు గత ప్రభుత్వం మత్స్యకారులకు మోసం చేసిందని కాలయాపన చేస్తూ వచ్చిందని తెలిపారు మత్స్యకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు చెరువులపై పూర్తి హక్కు కల్పించాలని కోరారు గోపాల్పేట గ్రామ అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, ఏదుల గ్రామ అధ్యక్షుడు హుస్సేన్, ఏదుట్ల గ్రామ అధ్యక్షుడు కురుమయ్య, పొలికే పహాడ్ గ్రామ అధ్యక్షుడు రాములు, బుద్ధారం గ్రామ అధ్యక్షుడు అర్జునయ్య, తాడిపర్తి గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, మున్ననూర్ గ్రామ అధ్యక్షుడు సత్యం, జయన్న తిరుమలాపురం గ్రామ అధ్యక్షుడు రాజు, చాకలిపల్లి గ్రామ అధ్యక్షుడు కురుమయ్య, మండలంలోని వివిధ గ్రామాల మత్స్యకారులు జె బాలయ్య ఎస్ రాముడు సాయిబాబా వెంకటయ్య నరసింహ రమేష్ వాసు రాములు బాలయ్య సత్యనారాయణ.

## ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు - డి.ఎస్.పి రత్నం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్స్ వాట్సాప్ యాప్ ద్వారా పంపిస్తున్నారు పొరపాటున ఓపెన్ చేస్తే మీ ఖాతాలో ఉన్న డబ్బులు క్షణాల్లో వెళ్ళిపోతాయని డీఎస్పీ రత్నం సూచించారు మండల పరిధిలోని ఏదుల గ్రామంలో సైబర్ నేరాలపై అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్తులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ యాప్ ప్రొఫైల్ బ్యాంక్ పేరు పిక్చర్ బ్యాంకు లోగా తో వాట్సాప్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు దీన్ని మనం ఓపెన్ చేస్తే మన వాట్సాప్ యాప్ వాళ్ల కంట్రోల్లోకి వెళ్ళిపోతుంది అంతే కాకుండా మన కాంట్రాక్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళుతుంది దీని ద్వారా సైబర్ నేరస్తులు మన గూగుల్ పే ఫోన్ పే డబ్బులు దోచేస్తున్నారు ట్రేడింగ్ లో ఉన్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు దోచేస్తున్నారు. మీరు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని ఆయన తెలిపారు మీ వాట్సాప్ యాప్ పనిచేయకుంటే వెంటనే రెయిన్ స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్లో రిపోర్ట్ చేయండి ఎవరైనా ఏదైనా వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

### నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లహరిని సన్మానించిన
### - వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**మదనాపురం,మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం అమడ బాకుల గ్రామానికి చెందిన పలుస లహరి గౌడ్ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సివిల్ కానిస్టేబుల్, గ్రూప్ 4, డిగ్రీ లెక్చరర్, గ్రూప్ 1ఫీలిమ్స్ క్వాలిఫై సాధించడంతో, వనపర్తి జిల్లా గౌడ్ సంఘం తరుపున లహరిని వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాసగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడు, వెంకటన్న గౌడ్, సతీష్ గౌడ్, సత్యరెడ్డి, శేషరెడ్డి, కృష్ణ గౌడ్, రామచంద్రయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ-సంబరాలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం సాయంత్ర సమయంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ సంబరాల కార్యక్రమాన్ని వనపర్తి కలెక్టర్ అధ్యక్షతన విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి కి మండల నాయకులు మరియు ప్రజలు మరియు రైతులు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి రాములు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజ్, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, ప్రధానకార్యదర్శి జే ఆశన్న, కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య, గ్రామ కన్వీనర్ డి మల్లేష్, మాజీ సర్పంచ్ ఎం వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు ప్రసన్న కుమార్, విజయ్ కుమార్ , శ్రీరంగాపూర్ మండల అన్ని స్థాయిల నాయకులు, ప్రజలు మరి ముక్యంగా రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## - సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం పేర్కొన్నారు. గోపాల్పేట మండలం ఏదుల గ్రామంలోని రైతు వేదిక నందు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు , పిక్చర్ ,బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ను పంపిస్తున్నారని, దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందని, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నదని తెలిపారు. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే , యుపీఐ లలో డబ్బులు దోచేస్తున్నారని తెలిపారు. ట్రేండింగ్ లో ఉన్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారని తెలిపారు. ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదని, మీ వాట్స్ యాప్ పని చేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండని తెలిపారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా చ1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in వెబ్ సైటు లో రిపోర్ట్ చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట ఎస్ఐ హరిప్రసాద్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరం జరిగిందా.. అయితే వెంటనే 1930కు కాల్ చేయండి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** సైబర్ నేరం జరిగిందా వెంటనే 1930 కు కాల్ చేయండి ఈ కాల్ సెంటర్ 24/7 అందుబాటులో ఉంటుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెల్టూరు గ్రామంలో అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు ప్రతినిత్యం రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సైబర్నేరాలు జరుగుతున్నాయి. బాధితులు సైబర్క్రైమ్ కాల్సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి సమాచారం ఇస్తున్నారు. గతంలో ఫిర్యాదు చేసిన వారి నుంచి కేసుల పురోగతి సమాచారం కోసం వస్తున్నాయని ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు. అంతేకాకుండా.. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు డయల్ 100కు కాల్ చేసినా.. ఆ కాల్ నేరుగా సైబర్ క్రైమ్ కాల్ సెంటర్కు వచ్చే విధంగా టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామని అధికారులు తెలిపారు. సైబర్నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే వివరాలు తెలుసుకోవడం క్షేమమన్నారు. కనీసం తెలిసిన వ్యక్తులతోనైనా చర్చించాలని సూచిస్తున్నారు. లేని పక్షంలో గూగుల్లో సెర్చ్ చేసి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. సైబర్నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్క్రైమ్ టోల్ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలిస్ బృందం గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పాల్గొన్నారు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న దృశ్యాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు సంబరాలు పాల్గొన్నారు.

# నల్లసూర్యుడు మండేలా



**- ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్**

**- ఘనంగా మండేలా 106 వ, జయంతి**

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా జాతి విముక్తి పోరాటాలకు వెలుగు బాటలుపరిచిన నల్ల సూరీడు దక్షిణాఫ్రికా గడ్డపై నిలిచి ప్రపంచానికి మహాత్ముడు మండేలా అందించిన స్ఫూర్తి చీకటి ఖండం అంచులు దాటి భూగోళమంత ఉద్యమకారులకు ఊపిరిలూది వ్యతిరేకంగా అవతరించిన తొలి పోరాటయోధుడు నెల్సన్ మండేలా అని ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మన కాలపు మహాత్ముడు నోబెల్ బహుమతి గ్రహీత నెల్సన్ మండేలా 106 జయంతి ని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో శతాబ్దాలుగా కొనసాగిన జాతి వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన నెల్సన్ మండేలా జాత్యహంకార శ్వేతజాతి ప్రభుత్వం పాటిస్తున్న వివక్షను నిరసిస్తూ ఉద్యమించి నల్లజాతికి విముక్తి కలిగించిన ఉద్యమ వీరుడు నెల్సన్ మండేలా అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి,వ్యాఖ్యాత డాక్టర్ నాయికంటి నరసింహ శర్మ, గంధం నాగరాజు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, బాలేమియా జిల్లా మైనార్టీ సంఘం నాయకుడు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల బండలయ్య, స్థానిక కౌన్సిలర్ నాగన్న యాదవ్ , మాజీ జడ్పిటిసి సభ్యుడు కొమ్ము వెంకటస్వామి, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు , జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకుడు మల్లెపు నరసింహ, కళాకారుడు గంధం కృష్ణయ్య , ఎరుకల సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ



జడ్చర్ల మేజర్ న్యూస్ : జడ్చర్ల మండల పరిధిలోని గుండ్ల గడ్డ తండా, కిష్టారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి మంజులాదేవి గురువారం పరిశీలించారు. పాఠశాల పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఇటీవలే అనారోగ్యంతో మరణించిన జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల రామస్వామి గుట్ట తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హిర్యా నాయక్ చిత్రపటం వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. మృతుడే కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ గిరిజనకార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య , బాదేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రనిల్ చందర్, ముడా మాజీ డైరెక్టర్లు శ్రీకాంత్ ఇంతియాజ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ఎమ్మెల్యే అనిరుద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రుణమాఫీలో భాగంగా లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటానికి శిరాభిషేకం చేశారు అనంతరం టపాసులు కాల్చి సీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా లక్ష లోపు రుణమాఫీ చేశామని హర్షం వ్యక్తం చేశారు ఆగస్టు 15 లోపు మూడు విడుదలగా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ గౌస్ సాయిలు మల్లికార్జున్ రెడ్డి శివ వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్ బంగారు కృష్ణ నర్సింలు జహీర్. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి
## - మండల ముదిరాజ్ సంఘం నాయకులు



**మదనాపురం,మేజర్ న్యూస్ :** ఈ బడ్జెట్లో ముదిరాజు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి రూ. 1000 కోట్లు ఆ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని మండల ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముదిరాజు సంఘము పిలుపు మేరకు ముదిరాజు కులాన్ని, బీసీ డి నుండి బీసీ ఏ గ్రూపుకు మార్చాలని మదనాపురం మండల తహశీల్దార్ అబ్రహం లింకన్ కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల ముదిరాజు సంఘము అధ్యక్షుడు ఆంజనేయులు, పిఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల వెంకటస్వామి, అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, చింతకాయల శ్రీను, వి.శ్రీనివాసులు, వి.రంగన్న, దొరబాబు, రాములు, శివరాములు, వెంకటేష్, మైబు, గాండ్ల రాము, ధారమోని శాంతన్న, నరేందర్, చుక్క శ్రీను, మొగిలి, బంగ్ల కృష్ణ, డబ్బ కృష్ణ , గిరిబాబు, అంజి, వెంకటేష్, ఏ రాములు, పి.వెంకటేష్, గుగిల్ల రాములు తాతయ్య, విష్ణు, దాసరి రమేష్, రంగం కురుమూర్తి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల పరిధిలోని దంతనూర్ గ్రామంలో ఆటో లక్ష్మీనారాయణ గౌడ్ తండ్రి రాములు గౌడ్ మృతి చెందడంతో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ గ్రామ నాయకులు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో మండల అధ్యక్షుడు గజ్జెల నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, గ్రామ అధ్యక్షులు వెంకటన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజు గౌడ్, దంతనూరు మాజీ సర్పంచ్ రాజ వర్ధన్ రెడ్డి , గుగ్గిల రాములు, బండారి రాజశేఖర్, గొల్ల నరసింహ, మన్యం సాగర్, రత్నారెడ్డి, చల్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తాం
## వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి
## రైతులకు ఇబ్బంది రాకుండా చూస్తాం
## జిల్లా కలెక్టర్ విజయేంద్ర



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకం ప్రారంభం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర హాజరయ్యారు. తొలి విడుత లో లక్ష లోపు రుణాల మాఫీని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని రెండో విడతలో మరి కొంతమంది రైతులకు మూడో విడుదలగా మిగిలిన రైతులకు రుణమాఫీ జరుగుతుందని వారు తెలిపారు మండలంలోని అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని వారు సూచించారు అనంతరం రైతులు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో గీతాంజలి ఎంపీ ఓ అనురాధ ఏవో సిద్దార్థ ఏవోలు కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా మడేలయ్య ఉత్సవాలు.
### కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్ .



**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** ఈరోజు కొల్లాపూర్ మండల కేంద్రంలో గల మడేలయ్య స్వామి వారి ఉత్సవాలలో భాగంగా డప్పు వాయిద్యాలతో స్వామివారిని ఘనంగా కొల్లాపూర్ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మడేలయ్య స్వామిని రజక వృత్తిదారులు తమ కుల దైవంగా భావించి ప్రతి ఏటా రజక వృత్తిదారులందరం కలిసి భక్తిశ్రద్ధలతో పూజించి డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా కొల్లాపూర్ పురవీధుల్లో ఊరేగింప నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు టి నరసింహా, సత్యనారాయణ, కే స్వాములు, బెక్కెం వెంకటస్వామి, ఆర్ శివ శంకర్ కార్యదర్శి టి పరశురాముడు, కోశాధికారి టి శేఖర్, ఉపాధ్యక్షులు టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
## రైతు వేదికలో రైతు రుణమాఫీ విడుదల కార్యక్రమం.



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలోని దగడపల్లి గ్రామ రైతు వేదిక లో రైతు సంబరాలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని లక్ష రూపాయలు మాఫీ చేసిందని రైతులు సంబరపడ్డారు. రైతుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఏ డి ఏ చంద్రశేఖర్, మరియు ఏఈఓ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారి శ్రీను, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని రూ.2 లక్షలు రుణ మాఫీ చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వైఎస్ఆర్ చౌరస్తాలో సీఎం చితపటానికి క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో చెరుగని అధ్యాయం, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని మరిపిస్తూ, రాష్ట్రంలో ఉన్న 60 లక్షల రైతు కుటుంబాలలో సుమారు రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ లో భాగంగా మొదటి విడుతలో లక్ష రుణమాఫీ గల రైతులు 11.42 లక్షల మందికి రూ.6098 కోట్లు మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారి గద్వాల నియోజకవర్గం లో 10,099 మందికి రూ.61 కోట్లు లబ్ది చేకూర్చిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత ఎలక్ట్రీషియన్ శిక్షణ

గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: గద్వాల జిల్లాలో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుండి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులకు 30 రోజులు ఎలక్ట్రీషియన్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ , ఎలక్ట్రీషియన్ (ఐటిఐ ఎలక్ట్రీషియన్/ఇతర) చదివిన వారు అర్హులు అని, శిక్షణ పూర్తి చేసిన వారికి ఎన్ .ఎస్. డి .సి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే మాట తప్పని ప్రభుత్వం- ఎమ్మెల్సీ
## కూచు కుల్ల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాట తప్పని ప్రభుత్వమని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇతలకు ఇచ్చిన రుణమాఫీని అమలు చేస్తుందని, దీంతోపాటు రైతుబంధు కూడా తమలపరుస్తారని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్సీకి మాజీ జెడ్పిటిసి సుమిత్ర పుష్పగుచ్ఛమిసి కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యకాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల గౌడ్ రామ్ రెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ లో భాగంగా గురువారం మొదటి విడతలో లక్ష రూపాయలు మాఫీ చేయడం పట్ల కల్వకుర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన కూడలీలలో బైక్ ర్యాలీ నిర్వహించి పెద్దపెట్టున నినాదాలు చేశారు, అనంతరం పాలమూరు చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, అనంతరం బాణసంచా కాల్చారు, అదేవిధంగా మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామ రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులు, రైతులు, పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు, మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు, ఒక పండగల తలపించే విధంగా రుణమాఫీ కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు, ఈ కార్యక్రమంలో టి పి సి సి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, నాయకులు బృంగి కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, హరిదాస్, చంద్రకాంత్ రెడ్డి, శేఖర్, సైదులు యాదవ్, కౌన్సిలర్లు గోరటి శ్రీను, రవీందర్, బాలు నాయక్, రాజేష్ రెడ్డి, నరసింహారెడ్డి, సింహారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## రైతన్నల సంక్షేమమే..కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
## ఊరురా రైతు సంబరాలు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతన్న సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని సింగిల్ విండో చైర్మన్లు సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డిలు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటుచేసిన రైతు సంబరాలు కార్యక్రమం లో భాగంగా ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన రైతన్నలకు సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు.మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతన్న సంక్షేమం కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని వారు తెలిపారు.మండలంలో 4275 మంది లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతులకు వారి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కన్నా తెలిపారు .ఈ సమావేశంలో మండల తహసిల్దార్.సి. కృష్ణయ్య, ఏఈవోలు రాజేష్, తిరుపతయ్య, అనిల్ కుమార్ రెడ్డి ,శ్రీజ ,సంతోష్ ,శ్యాంసోన్, గణేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, నాయకులు ప్రతాప్ రెడ్డి, హనుమంతు రెడ్డి, గూడూరు శేఖర్, ప్రతాప్ ,వజీర్ బాబు, బత్తుల బాలరాజ్. పిలోగు. జయరాజ్. చాకలి అశోక్. మల్లికార్జున్ జాకీర్ నాగరాజు ,మల్లారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
## చిత్రపటాలకు క్షీరాభిషేకం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రుణమాఫీలో భాగంగా లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి శిరాభిషేకం చేశారు. అనంతరం టపాసులు కాల్చి సీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే ఎమ్ నారాయణ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా లక్ష లోపు రుణమాఫీ చేశామని హర్షం వ్యక్తం చేశారు ఆగస్టు 15 లోపు మూడు విడుదలగా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి. మాజీ ఎంపీపీ శాంతి. గోపాల్ రెడ్డి. మండల జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి. బుడ్డయ్య. వెంకట్ రాములు. కే శ్రీనివాస్. అంజిలయ్య. వెంకటయ్య. రాములు. పీరెం . శ్రీను. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని 45 వార్డు ఫైర్ స్టేషన్ దగ్గర గత మంగళవారం కూలిపోయిన ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది తో మాట్లాడి వీలైనంత త్వరగా కూలిపోయిన ఇండ్ల వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. నిరాశ్రయులైన వారితో మాట్లాడి భరోసా ఇచ్చారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న సీఎం రేవంత్ రెడ్డి ...
### రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ సంబురం...
### మఖ్తల్ వ్యాప్తంగా 12వేల 458 మంది రైతులకు 77.28 కోట్లు మాఫీ
### రేవంత్, శ్రీహరి చిత్రపటాలకు పెద్ద ఎత్తున పాలాభిషేకాలు..
### రైతులకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి..



**మక్తల్ మేజర్ న్యూస్ :** రైతులకు ఇచ్చిన మాట మేరకు అనుకున్నట్లుగానే రుణమాఫీ చేసిన ధీరుడు సీఎం రేవంత్ రెడ్డి అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణాలు 31 వేల కోట్లు మాఫీ చేస్తున్నామని తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల్లో గురువారం వరకు 12వేల 458 మంది రైతులకు 77.28 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీ చేస్తామని చెప్పి... నాలుగు ఏడాదిలకు 25 వేలు మాఫీ అని చెబితే వడ్డీలు కట్టడానికి సరిపోలేదని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏకంగా 70వేల కోట్లు ఏకకాలంలో రుణమాఫీ చేస్తే... ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సోనియమ్మ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే వరంగల్ సభ వాగ్దానం మేరకు రైతుల రుణమాఫీ చేస్తున్నామని, సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి, ఇతర మంత్రులకు రైతులు, మఖ్తల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. కొందరు లేనోపోనివి చెబుతూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ ఉన్న రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. సాహసోపేతమైన నిర్ణయమని, రైతు రుణమాఫీతో సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అనంతరం రైతులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వయంగా మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవరి మల్లప్ప, కట్టా సురేష్ గుప్తా, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, బోయ రవికుమార్, గోలపల్లి నారాయణ, గాయత్రి అనిల్, శంషుద్దీన్, ఫయాజ్, మందుల నరేందర్, కట్టా వెంకటేష్, కల్లూరి రవి కుమార్, రహీం పటేల్, వాకిటి శ్యామ్, కావలి రాజేందర్, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆశావర్కర్ల సమస్యల పైన ఎమ్మెల్యే కి క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్లు వినతిపత్రం అందించారు. ఆశా వర్కర్లు సమస్యలను ఎమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఒక సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సాధన, యాదమ్మ, పద్మ, సౌజన్య, సునీత, భాగ్య, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## రుణమాఫీ నిధులు విడుదల హర్షణీయం

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని రుద్రారం రైతు వేదికలో విడుదల చేసిన రుణమాఫీ నిధులు మంజూరు సందర్భంగా రైతు వేదికలో రైతుల అధికారుల ఆద్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మ, దివ్య వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ భర్తృహరి శశిత గౌతమి తేజస్విని మణికంఠ మౌనిక,పీఏసీఎస్ సీఈఓ హన్మంతు బీజేపీ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల రాజేష్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి మాజీ ఎంపీటీసీ తులసి రాం నాయక్ ఎస్టీ సెల్ కన్వీనర్ నీల్య నాయక్ మండల కాంగ్రెస్ ఇంచార్జి హజహర్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ యువత నాయకులు శివ రాములు శివ కుమార్ ఆశన్న నరెందర్ నాయకులు, రైతులు అభిమానులు పాల్గొన్నారు.



## రుణమాఫీతో రైతుల కళ్ళలో ఆనందం యువత అద్యక్షుడు రాజశేఖర్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రుద్రారం రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు జరుపుకోనేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడే మాటలు విని రైతుల కళ్ళలో ఆనందం సంతోషమనే వెలుగులు కనబడ్డాయి.ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

## అమ్మ పాట అంగన్వాడి బాట ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ సెక్టార్లో అమ్మ పాట అంగన్వాడి బాట సిడిపిఓ సమక్షంలో ప్రీస్కూల్ కరకులం గురించి బేటి బచావో బేటి పడావో సమావేశము నిర్వహించడం జరిగింది రెండున్నర పిల్లలకు ఎన్రోడ్డుమెంటు చేసుకోవాలి అంగన్వాడీలో ఎల్కేజీ యూకేజీ ప్రీస్కూల్ కిట్టు ఇవ్వడం జరిగింది మై డెవలప్మెంట్ మీద పిల్లలు ఏ విధంగా తయారు చేసుకోవాలి పిల్లలను నమోదు చేసుకోవాలని తల్లిదండ్రులతో మాట్లాడి ప్రైవేటు వద్దు అంగన్వాడీ ముద్దు పిల్లలకు ఈజీ మెథడ్ తో నేర్పించాలనేది సి డీ పీ ఓ మాట్లాడారు అబ్బు ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దామని ఆడపిల్లలను వెదగనిద్దాం వారికి స్వేచ్ఛ స్వతంత్రం కలిగించాలనేది వెంకటమ్మ మాట్లాడారు హెచ్ఎం లక్ష్మణ్ ఎల్లయ్య అంగన్వాడిలో ఆరేళ్ల వరకు తర్వాత స్కూల్కు జాయిన్ చేయాలి అనేది చెప్పారు ఈ కార్యక్రమానికి సువర్ణ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు గర్భవతులు బాలింతలు ఈ సమావేశము యూపీఎస్ స్కూల్లో పెట్టాము.

## రైతు రుణమాఫీ పై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం,



**పదర, మేజర్ న్యూస్ :** రైతులకు పంట రుణాలను మాఫీ చేసినందుకు పదర మండల కేంద్రంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాజా, మాజీ జెడ్పీటీసి గోపాల్, చంద్రయ్య, పెద్దిరాజు యాదవ్, రైతులు. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మద్దూరు మేజర్ న్యూస్:** గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని మద్దూరు కొత్తపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్సింలు ,మహేందర్ రెడ్డి అన్నారు,వేరు వేరుగా మద్దూరు , కొత్త పల్లి చౌరస్తాలో రైతు రుణమాఫీ ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి రఘుపతి రెడ్డి, కే తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,చెన్నప్ప, శ్రీనివాస్ రెడ్డి, నిడ్జింత,విజయ్ ,బాలు,నాగేష్, లాలు, తిమ్మరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో రైతు రుణమాఫీని వంద శాతం పూర్తి చేయాలి

**- సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని జిల్లా అనేది బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు గుర్తుపెట్టుకోవాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ ద్వారా జమ అయ్యే ఋణం గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువార%శీ% జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరులతో కలిసి రైతు రుణమాఫీ మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు ఆమె తెలిపారు. మొదటి విడతలో నారాయణపేట జిల్లాలోని 84, 684 మంది రైతులకు గాను 162 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లబ్ధి చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి రుణఖాతాలో జమ అయిన డబ్బులను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబంధించిన 1బి, అదార్ కార్డు, భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతిలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆమె ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆమె తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు నెలాఖరి వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్ డిఎం విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రైతు రుణమాఫీ విడుదల సందర్భంగా డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండలం రామాపురం రైతు వేదిక వద్ద రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సీయం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని విన్నారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి .. మొదటి విడతగా రూ. లక్ష లోపు రుణమాఫీకి ఇవాళ శ్రీకారం చుట్టిందన్నారు. రుణమాఫీతో పండగ జరుపుకుంటున్న రైతులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలి డబ్బులు చెల్లించలేదని ఉపాధి హామీ కూలీల ధర్నా....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా గురువారం కల్వకుర్తిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తర్నికల్ గ్రామ ఉపాధి హామీ కూలీలు ప్రజా వేదిక వద్ద ధర్నా నిర్వహించారు, తమ కూలీ డబ్బులు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, 250 జాబ్ కార్డులకు, 100 జాబ్ కార్డులకు మాత్రమే కూలి డబ్బులు వచ్చాయని మిగతా 150 జాబ్ కార్డులకు కూలి డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఒక్కో ఇంట్లో మూడు నాలుగు జాబ్ కార్డులు ఉన్నాయని అధికారులకు సూచించారు, గతంలో అధికారుల అవకతవకల వల్ల మా అకౌంట్లో డబ్బులు జమ కాలేదని వెంటనే పున : పరిశీలన చేసి డబ్బులు చెల్లించాలని కోరారు, ఈ సందర్భంగా ధర్నా వద్దకు వచ్చిన డిఆర్డిఓ పిడి ఓబులేష్ ఉపాధి కూలీలతో మాట్లాడారు ఉపాధి కూలీలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ డబ్బులు మీకు ఎంక్వయిరీ చేయించి కచ్చితంగా అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు, నాలుగు సంవత్సరాల నుండి ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ప్రశ్నించారు, ఉపాధి కూలీలు ఏడు నుండి పది రోజుల్లో మీ అకౌంట్లో డబ్బులు జమ కాకపోతే ఎంపీడీవోకు ఫిర్యాదు చేయాలని సూచించారు, ఇలాంటి అవకతవకలు జరిగి ఉండేవి కావని పేర్కొన్నారు, ఉపాధి హామీలో అవకతవకలు చేసిన అధికారులకు, మాస్టర్స్ లకు చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డిఆర్డిఓ పిడికి ఉపాధి హామీ కూలీలు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, గ్రామ ప్రజలు సురేష్ గౌడ్, శ్యామ్, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడులలో గుట్కాల పట్టివేత



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని పేరపళ్ళ గ్రామానికి చెందిన నాగరాజ్ అనే వ్యక్తి నారాయణపేట నుండి పేరపళ్ళ గ్రామానికి గుట్కా ప్యాకెట్లు తీసుకెళ్తుంటే సుభాష్ రోడ్ లో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 7350 రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి నాగరాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## కాన్ కూర్తి ఉప విద్యుత్ కేంద్రం లో 3 గంటల పాటు అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాన్ పూర్తి ఉప విద్యుత్ 33/11 కె.వి. లో శుక్రవారం మరమ్మత్తు పనుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. కావున ఈ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో ని ఉల్లి గుండం , గడిమున్కన్ పల్లి , ఉడుమల్ గిద్దా మల్ల్ రెడ్డి పల్లి ,కాన్ కూర్తి గ్రామాలకు సరఫరా ఉండదని రైతులు మరియు గృహ వినియోగదారులు ఈ అంతరయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దోడ్డి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో జానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు,బాలింతల,చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆటపాటలతో చిన్నారులకు విద్యాను బోధించాలని టీచర్లకు ఆదేశించారు. ప్రతి ఒక్క చిన్నపిల్లల వివరాలు రికార్డులో నమోదు చేయాలని సూచించి రిజిస్టరలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరాజ్, ఉపాధ్యాయులు నల్లె శివరాజ్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్,
మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757